పేదల సొంతింటి కల సాకారం

- నిజం చేసిన సీఎం వైఎస్ జగన్
- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- పండగలా ఇళ్ల పట్టాల పంపిణీ

సీతమ్మధార: ప్రతి పేదవాడి సొంతింటి కల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో సాకారమైందని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమం పండగలా నిర్వహించారు. జీవీఎంసీ 24వ వార్డు రేసపువానిపాలెం కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో 815 మంది లబ్ధిదారులకు కె.కె.రాజు చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి పేదల సొంతింటి కల నిజమయ్యేలా సీఎం వైఎస్ జగన్ కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, పార్టీ మండల అధ్యక్షులు జి.వి.రమణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన సీఎం జగన్

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డులోని పలు సచివాలయాల పరిధిలో గల కొండవాలు ప్రాంత లబ్ధిదారులకు శుక్రవారం కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి పేదలందరినీ లక్షాధికారులను చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని తెలిపారు. మన విశాఖ పరిపాలన రాజధానిగా మారితే ఇక్కడే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని, చేరువలోనే ఇనార్బిట్ మాల్‌ను తీసుకొచ్చిన ఘనత సీఎందేన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి తిరిగి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, వలంటీర్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని చెప్పారు. కంపా హనోకు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు అందజేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుత పథకాలు కొనసాగాలన్నా, మరిన్ని కొత్త పథకాలు రావాలన్నా ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించాలని కోరారు. పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, నాయకులు రాజు యాదవ్, బాబూరావు, మాత ఈశ్వర్, సత్యానందరెడ్డి, ఎరుపల్లి నూకరత్నం, రవిశంకర్, ఎల్లాజీ, కనకరాజు, సన్ని, నానిబాబు, నర్సారావు, జీవీఎంసీ ఏఈ ఉమామహేశ్వరరావు, ఏపీడీ పద్మావతి, వార్డు సీవో రమణి, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


47వ వార్డులో లబ్ధిదారుకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రం అందిస్తున్న కె.కె.రాజు


45వ వార్డులో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి , హనోకు


51వ వార్డులో సంతోషంగా పట్టాలు అందుకున్న లబ్ధిదారులతో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ


24వ వార్డులో లబ్ధిదారుకు ఇంటి పట్టా అందిస్తున్న కె.కె.రాజు, పద్మారెడ్డి, రమణి

25వ వార్డులో 1,100 మందికి..

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డులోని ఐదు సచివాలయాల పరిధిలో ఉన్న లబ్ధిదారులకు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ చేతుల మీదుగా వన్ సెంట్ స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో 400 మందికి టిడ్కో ఇళ్లు, 1,100 మందికి వన్ సెంట్ స్థలాలు మంజూరయ్యాయని తెలిపారు. అందరికీ రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏపీడీవో దుర్గాప్రసాద్, సచివాలయ కన్వీనర్లు పోతిబంతి హరికృష్ణ, పువ్వాడ గోవిందమ్మ, వానపల్లి లక్ష్మణకుమార్, బోనుల జయ, యూత్ ప్రెసిడెంట్ సన్నీ, సచివాలయాల కార్యదర్శులు, వలంటీర్లు, గృహసారథులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

26వ వార్డులో 1,700 మందికి..

జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జి సచివాలయంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వన్ సెంటు, టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ జరిగింది. సుమారు 1,700 మందికి పట్టాలు అందజేసినట్టు తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, స్థానిక నాయకులు బొడ్డేటి కిరణ్, కోరుకొండ శేషు, నక్కా శ్యామల, అమ్మాజి, పెంటకోట హరికృష్ణ, పాండవ శ్రీను, రమాదేవి, గొర్లె లక్ష్మి, విజయ్‌పాల్, వి.ప్రకాష్, గౌస్య, ఫరూఖ్, గండ్రేటి రవికుమార్ పాల్గొన్నారు.

49వ వార్డులో 1,380 మందికి..

మద్రిపాలెం: జీవీఎంసీ 49వ వార్డులోని 279, 280, 281, 282, 283, 284, 285 సచివాలయాల్లో 1,380 మంది లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పేదలకు ఎటువంటి ఆర్థిక భారం కలగకుండా రిజిస్ట్రేషన్ చేసి ఇళ్ల పట్టాలు అందించారన్నారు. అభివృద్ధి, సంక్షేమం మరింత కొనసాగాలంటే ఎమ్మెల్యేగా కె.కె.రాజును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించుకోవాలని కోరారు. ఎన్ రవికుమార్, ఐ.రవికుమార్, వి.కమలకుమారి, సీవో రత్నకుమారి, ఎ.శ్రీనివాస్, చంద్రమౌళి, వెంకటరావు, సుధాకర్, ఢిల్లీరావు, శంకర్, ప్రశాంత్, బి.సరస్వతి, బి.శకుంతల, మంగ, వేణు పాల్గొన్నారు.

50వ వార్డులో 450 మందికి..

జీవీఎంసీ 50వ వార్డులోని 278, 279, 280, 288, 292, 293, 294 సచివాలయాల పరిధిలో 450 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల పక్షపాతని ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా మరోసారి రుజువైందన్నారు. ఉత్తర నియోజకవర్గానికి సంబంధించి ఎక్కువ శాతం ఇళ్లను ఇప్పించిన ఘనత వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీవో ఉదయ్‌భాస్కర్, వార్డు సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులు జ్యోతి, లక్ష్మి, మాధవి, విజయలక్ష్మి, హరిత, వార్డు నాయకులు పి.సునీత, వేణు, సబ్బవరపు శ్రీను, రఘు, సనపల నారాయణస్వామి, మురళీధర్, వలంటీర్లు పాల్గొన్నారు.

51వ వార్డులో 846 మందికి..

జీవీఎంసీ 51వ వార్డులోని 286, 287, 288, 289, 290, 291 సచివాలయాల పరిధిలో మొత్తం 846 మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ పథకాలు అందడంతోపాటు సొంతింటి కల నెరవేరిందని అక్కచెల్లెమ్మలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బి.తిరుమలరావు, మెట్ట దమయంతి, వై.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ ఆనందదాయకం

కంచరపాలెం: జీవీఎంసీ 47వ వార్డు రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు లబ్ధిదారులకు పట్టాలు అందజేసి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి సాంకేతిక సమస్యలను అధిగమించి నేడు పట్టాలు పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. కార్పొరేటర్ కె.కామేశ్వరి, సురేష్, రవి, తారకం, సాయి, వల్లి, భరత్, గంగరాజు, నాగేశ్వరరావు, రమేష్, కుమార్, భోగేశ్వరరావు, చందు, జాయ్‌సీ, కృష్ణా, గురువులు, రాఘవ, అప్పారావు పాల్గొన్నారు.


25వ వార్డులో పట్టాలు అందుకున్న లబ్ధిదారులతో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్


26వ వార్డులో లబ్ధిదారుకు పట్టా అందజేస్తున్న పీలా వెంకటలక్ష్మి


49వ వార్డులో ఇంటి పట్టా అందిస్తున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు


50వ వార్డులో ఇళ్ల పట్టాలు అందజేస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్

క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

తాటిచెట్లపాలెం: అక్కయ్యపాలెం 11కేవీ ఫీడర్ పరిధిలో నూతన 132 కేవీ హెచ్‌టీ టవర్ నిర్మాణం, కండక్టర్ మార్పులు చేపడుతున్నందున శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆపరేషన్ జోన్-1, ఈఈ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ముస్లిం తాటిచెట్లపాలెం, ఏఎస్సార్ నగర్, వైఎస్సార్ నగర్, చిట్టిబాబు కాలనీ, సంతోషి మాత కాలనీ, అబిద్‌నగర్, ఎన్‌జీవోస్ కాలనీ, అక్కయ్యపాలెం పరిధిలోని ఏపీ టిడ్కో భవనాలు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

మద్రిపాలెం సెక్షన్ పరిధిలో రేపు..

మురళీనగర్: జోన్-2 డివిజన్ మద్రిపాలెం సెక్షన్ పరిధి ఇండస్ట్రియల్ ఎక్స్‌ప్రెస్, ఏపీహెచ్‌బీ ఇండస్ట్రియల్ 11 కేవీ ఫీడర్లలో నిర్వహణ పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-2 ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మద్రిపాలెం: మహిళా శిశు సంక్షేమ ఐసీడీఎస్ విశాఖపట్నం మద్రిపాలెం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తునట్టు ఐసీడీఎస్ సీడీపీవో రమణి కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 ఆయా పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఆమె చెప్పారు. స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత, 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు నోటిఫికేషన్ దరఖాస్తు ఫారాన్ని వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ధ్రువపత్రాల నకళ్లను గెజిట్ అధికారిచే అటెస్టేషన్ చేయించి వాటిని నేరుగా గానీ, పోస్టు ద్వారా గానీ ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మద్రిపాలెం ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని రమణి కుమారి కోరారు.

ఇద్దరు గంజాయి నిందితులకు రిమాండ్

మద్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 కేజీల గంజాయిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరిని పట్టుకుని రిమాండ్‌కు తరలించిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన రాజ్‌కుమార్, కె.డేవిడ్‌రాజు అనే ఇద్దరు వ్యక్తులు కంచరపాలెం ధర్మానగర్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున అనుమానాస్పదంగా సంచరిస్తుండగా.. ఐదో పట్టణ పోలీసులకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద ఉన్న రెండు బ్యాగుల్లో 7 ప్యాకెట్లు(14 కేజీలు) గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీఐ ఎస్.భాస్కర్‌రావు నేతృత్వంలో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

సీఎం జగన్‌కు ధన్యవాదాలు


సూర్యనారాయణకు ఉత్తర్వులు అందిస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా ఉత్తర నియోజకవర్గానికి చెందిన కొట్యాడ సూర్యనారాయణను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వాటిని వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు చేతుల మీదుగా బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో సూర్యనారాయణ అందుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డికి, కె.కె.రాజులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు జగనన్న ఉన్నత స్థానం కల్పిస్తున్నారని కొనియాడారు.

రసీదు ఉంటే నష్టపరిహారం పొందే వీలు


మాట్లాడుతున్న తనూజా రెడ్డి

సీతంపేట: ఏదైనా వస్తువు కొనుగోలు చేసినపుడు దాని రసీదు పొందాలని జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షురాలు తనూజా రెడ్డి సూచించారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొనుగోలు రసీదు ఉంటే రెండేళ్లలోపు నష్టం జరిగితే నష్టపరిహారం కోసం వినియోగదారుల కౌన్సిల్‌లో కేసు వేయవచ్చని తెలిపారు. రెండేళ్లు దాటితే అందుకు తగు కారణం చూపి కేసు వేయవచ్చన్నారు. జిల్లా వినియోగదారుల మండలి ద్వారా రూ.5 లక్షల లోపు, రాష్ట్ర వినియోగదారుల మండలి ద్వారా రూ.2 కోట్ల లోపు, అంతకు మించి కేంద్ర వినియోగదారుల మండలి ద్వారా న్యాయం పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అంబేడ్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ వి.విజయలక్ష్మి, ఆచార్య ఎన్.ఎ.డి.పాల్, కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ ఐ.విజయబాబు పాల్గొన్నారు.

గ్లకోమా వ్యాధిపై అవగాహన ర్యాలీ


ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

సీతంపేట: ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్లకోమా వ్యాధిపై అవగాహన కోసం రామాటాకీస్ నుంచి సత్యం సెంటర్ వరకు జరిగిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా వైద్య విద్యార్థులు ఆస్పత్రి ఆవరణలో కంటి ఆకృతిని ప్రదర్శించారు. కార్యక్రమంలో నేత్ర వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ టి.జ్యోతిర్మయి, వైద్యులు రమణ, ప్రేమలత, పద్మావతి, వాణిశ్రీ, సౌజన్య, శ్రీలక్ష్మి, పీఎంవోవోలు ఉమా శ్రీనివాస్, సురేష్, సుబ్బలక్ష్మి, సుజాత, జూనియర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రంగా హత్య కేసులో వెలగపూడి ఏ-1


మాట్లాడుతున్న ముకుంద

సీతంపేట: వంగవీటి రంగా హత్యకేసులో వెలగపూడి ఏ-1 నిందితుడని, లిక్కర్ సిండికేట్ రారాజు వెలగపూడి రామకృష్ణబాబు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా డమ్మీ అయిపోయారని ప్రజా ప్రస్థానం పార్టీ అధ్యక్షుడు ముకుంద ఘాటైన విమర్శలు చేశారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ప్రస్థానం పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన మాట్లాడారు. రంగా హత్య కేసు నిందితుడు వెలగపూడి విజయవాడ నుంచి పారిపోయి విశాఖ వచ్చారన్నారు. వ్యాపారం ముసుగులో ప్రజల ఓట్లు కొనుగోలు చేసి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఆయన అసెంబ్లీలో మాట్లాడటం చూడలేదని ఎద్దేవా చేశారు. తూర్పు నియోజకవర్గంలో 15 ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తూ 2021లో పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రస్థానం పార్టీ స్థాపించానని ముకుంద తెలిపారు. తమ పార్టీ తరఫున తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు.

కేఏ పాల్‌తో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ

తాటిచెట్లపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగే సత్తా కేవలం ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌కు మాత్రమే ఉందని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జె.రవికుమార్ అన్నారు. రైల్వే న్యూకాలనీలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంతో పోరాడి హైకోర్టులో స్వయంగా తన వాదనలు వినిపించి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేఏ పాల్ ఘన విజయం సాధించారన్నారు.

గత, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నాయని ఆరోపించారు. విశాఖ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఏ పాల్‌ను గెలిపించుకుంటే జిల్లాతోపాటు రాష్ట్రానికే అండగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ జాతీయ కో ఆర్డినేటర్ బాబూజీరావు, రెడ్డి యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

నడకపై అవగాహన కల్పిద్దాం

మురళీనగర్: ప్రజల్లో నడక ప్రాధాన్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి పిలుపునిచ్చారు. శుక్రవారం మురళీనగర్ వాకర్స్ పార్కులోని క్లబ్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సందర్శకులకు నడక ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సభ్యత్వాలను నమోదు చేశామన్నారు. యువకులను అత్యధిక సంఖ్యలో సభ్యులుగా చేర్పించాలని సూచించారు. క్లబ్ మూల నిధిని రూ.13 లక్షలకు పెంచేందుకు కృషి చేయాలని సభ్యులు నిర్ణయించారు. కార్యదర్శి పి.చెల్వరాజు, కోశాధికారి కూర్మారావు, ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు

తాటిచెట్లపాలెం: వేసవి నేపథ్యంలో విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఏపీఈపీడీసీఎల్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్కయ్యపాలెం సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో లో-ఓల్టేజీ, లోడ్ సమస్యలు తలెత్తకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం కైలాసపురం సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ వద్ద అధికారులు, సిబ్బంది అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.

ముస్లింల జుమా నమాజ్


మసీదులో నమాజ్ ఆచరిస్తున్న ముస్లింలు

మద్రిపాలెం: రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలను పురస్కరించుకుని మొదటి శుక్రవారం కావడంతో మద్రిపాలెం జాకీర్ హుస్సేన్‌నగర్ మస్జిద్-ఈ-ఖదీర్ వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున చేరుకుని పవిత్ర జుమా నమాజ్‌ను ఆచరించారు. హఫీజ్(మత గురువు) ఖురాన్ పఠించి సూక్తులను వివరించారు. సాయంత్రం మగ్రిబ్ నమాజ్‌కు ముందు దీక్షను విరమించారు. కార్యక్రమాన్ని మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మున్న పర్యవేక్షించారు.

మాస్టర్ అథ్లెట్ దేవుళ్లుకు సత్కారం


దొడ్డి దేవుళ్లును సత్కరిస్తున్న వాకర్స్

సీతంపేట: హైదరాబాద్ బాలయోగి స్టేడియంలో గత నెలలో నిర్వహించిన 5వ మాస్టర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్-2024 పోటీల్లో 76 ఏళ్ల దొడ్డి దేవుళ్లు 5కే, 10కే, 1,500 మీటర్లలో ఆల్ ఇండియా స్థాయిలో రెండు స్వర్ణ, ఒక సిల్వర్ పతకం గెలుపొందారు. ఈ సందర్భంగా శుక్రవారం అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వాకర్స్ ఆయనను ఘనంగా సత్కరించారు. దేవుళ్లు మాట్లాడుతూ 60 ఏళ్ల వయసులో ఆరోగ్యం కోసం పోర్టు స్టేడియంలో మొదలుపెట్టిన పరుగు తన జీవితాన్నే మార్చివేసిందన్నారు. ఎక్కడ ఏ పోటీకి వెళ్లినా.. బంగారు పతకం గెలుపొందుతున్నానని చెప్పారు.

జాబ్‌మేళాలో 49 మంది ఎంపిక

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్), శాంతి (టెక్నికల్) తెలిపారు. సుమారు 9 ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 268 ఉద్యోగాల భర్తీకి జరిగిన ఇంటర్వ్యూల్లో 78 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 49 మంది ఎంపికైనట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన వారికి సుబ్బిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.

నేడు వైభవుడికి సుప్రభాత సేవ

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ నిర్వహిస్తారు. తెల్లవారుజామున సన్నిధిగొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు వైభవుడికి విశేష హారతులు సమర్పిస్తారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

- ఓటర్ల కోసం ప్రత్యేక సదుపాయాలు
- 'ఉత్తర' ఎన్నికల అధికారి అఖిల



సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు, ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి డి.అఖిల తెలిపారు. సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నియోజకవర్గంలోని 272 పోలింగ్ కేంద్రాలతోపాటు అదనంగా ఏర్పాటు చేసిన మరో 3 బూత్‌లను ఇప్పటికే పరిశీలించి, ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అర్బన్ ప్రాంతాల్లో 1,500 ఓటర్లు దాటి ఉన్న పోలింగ్ బూత్‌లను రెండుగా మార్చి రెండు భాగాలుగా ఓట్లు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అభ్యర్థుల నామినేషన్స్‌పై సమావేశంలో అధికారులకు వివరించామన్నారు. ఇప్పటికే 30 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు వీల్‌చైర్ల ఏర్పాటుతోపాటు తాగునీరు, ఫ్యాన్‌లు, సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో రిగ్గింగ్స్, గొడవలు, అల్లర్లు జరిగినటువంటి పోలింగ్ కేంద్రాలపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. సెక్టార్ ఆఫీసర్లు ఇప్పటికే రెండు సార్లు పరిశీలించి అక్కడ సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాంమూర్తి పాల్గొన్నారు.

రూ.1.88 కోట్లతో కొండవాలులో అభివృద్ధి పనులు


అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని సూచిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి, కార్పొరేటర్ కంపా హనోకు

తాటిచెట్లపాలెం: భీమిలి నియోజకవర్గ పరిధి 45వ వార్డు సత్యసాయినగర్‌లో శుక్రవారం జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కంపా హనోకు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ శివారు, కొండవాలు ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలను అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ వార్డు ప్రజల సంక్షేమానికి వివిధ పథకాల ద్వారా ఐదేళ్లలో సుమారు రూ.100 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. సత్యసాయినగర్, సింహగిరి కాలనీ, వరాహగిరి కాలనీల్లో సుమారు రూ.1.88 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మెట్ల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, నాయకులు రాజుయాదవ్, బాబూరావు, సత్యానందంరెడ్డి, నూకరత్నం, మాత ఈశ్వర్, రవిశంకర్, ఎల్లాజీ, కనకరాజు, సన్ని, నానిబాబు, నర్సారావు, జీవీఎంసీ ఏఈ, ఏపీడీ, సీవో, ఆర్పీలు పాల్గొన్నారు.